# రైతులను నమ్మించి మోసం చేసిన రేవంత్ సర్కార్

**-మండల పార్టీ అధ్యక్షుడు కంబాలపల్లి పరమేష్, మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్**

**కడ్తాల్,20 అక్టోబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రైతులను నమ్మించి మోసం చేసిన రేవంత్ రెడ్డి సర్కార్. సగం మంది రైతులకు రుణమాఫీ చేసి మిగతా రైతులకు రుణమాఫీ కాలయాపన చేస్తుందని. ఇంతవరకు రైతుబంధు ఇవ్వకుండా రైతులను మోసిన కాంగ్రెస్ ప్రభుత్వం రాబోయే రోజుల్లో గుణపాఠం చెప్తారని కడ్తాల్ మండల పార్టీ అధ్యక్షుడు కంబల పరమేష్ , మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. అమలు కానీ అడ్డగోలు హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసి దొంగచాటున అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రజలు పడుతున్న కష్టాలను కళ్లారా చూసుకుంటూ పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారని ఆయన మండిపడ్డారు. ఆదివారం


కడ్తాల్ మండల కేంద్రంలో రైతు ధర్నాల్లో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కంబల పరమేష్,మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్, నాయకులు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇచ్చిన పిలుపుమేరకు కడ్తాల్ మండల కేంద్రంలో రైతు మహాధర్నా కార్యక్రమంలో తో పాటు రైతులతో మహాధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రేవంత్ సర్కారుపై నిప్పులు చెరిగారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రెండు పంటలు కాదు మూడు పంటలకు రైతుబంధు ఇవ్వాలన్న రేవంత్ ఇవాళ రాష్ట్రానికి ఆయన్నే ముఖ్యమంత్రి ఉండికూడా ఒక్క పంటకు కూడా రైతుబంధు ఇవ్వలేని దుస్థితిలో పాలనను కొనసాగిస్తున్నారని ఫైరయ్యారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ఏ ఒక్క వర్గాన్ని కూడా న్యాయం జరగలేదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ సర్పంచ్ లక్ష్మి నరసింహ రెడ్డి, జోగు విరయ్య, నరసింహ గౌడ్, కృష్ణయ్య, నరసింహ, రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వెల్దండలో బి ఆర్ ఎస్ కార్యకర్తల ధర్నా



**వెల్దండ, అక్టోబర్ 20 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వెల్దండ మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున రోడ్డుపై కూర్చొని కాంగ్రెస్కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రైతుల పట్ల మనసుంటే రైతుబంధు తక్షణమే విడుదల చేయాలని బి ఆర్ ఎస్ కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ంఈ ధర్నాలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు చంద్రమోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ గుద్దటి ప్రభాకర్, దేవేందర్, మాజీ ఎంపీటీసీ నిరంజన్, వార్డ్ మెంబర్ ప్రసాద్, దేవదాస్, ఈదులపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

## రైతుబంధుకు ఎగనామం - కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసన



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 20 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రైతుబంధుకు ఎగనామం పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు మరియు ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో సాగర్ రహదారిపై బైఠాయించి సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధంచేసిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మరియు రైతులు.

## తాండూరులో బాల్య మిత్రుల కలయిక




**తాండూర్, అక్టోబర్ 20 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ముగ్గురు భిన్నమైన వృత్తుల్లో కొనసాగుతున్న బాల్య మిత్రులు తాండూరులో కలుసుకున్నారు. ఒకరు పోలీస్ శాఖలో ఉన్నతాధికారిగా, మరొకరు జర్నలిజంలో రాణిస్తుండగా, ఇంకొకరు రాజకీయ నాయకుడిగా స్థిరపడ్డారు. వారిలో తాండూర్ డిఎస్పి కొత్త బాలకృష్ణారెడ్డి, సీనియర్ జర్నలిస్టు మరియు తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి రాష్ట్ర మీడియా సెల్ అధ్యక్షుడు బి. వెంకటేశ్వర్లు, బిజెపి యాదాద్రి జిల్లా నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి తాండూరులో కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఒకరికి ఒకరు యోగక్షేమాలు తెలుసుకున్నారు. అనంతరం తాండూర్ డిఎస్పి కొత్త బాలకృష్ణారెడ్డిని బాల్యమిత్రులు సీనియర్ జర్నలిస్టు బి. వెంకటేశ్వర్లు, జితేందర్ రెడ్డి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు పిసాటి జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్‌లో మాలల ఆత్మగౌరవ సభ



**వెల్దండ, అక్టోబర్ 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వెల్దండ మండల కేంద్రంలో 27న నాగర్ కర్నూల్‌లో జరగబోయే మాలల ఆత్మగౌరవ సభ విజయవంతం చేయాలని వేడుకగా హలో మాల చలో నాగర్ కర్నూల్ నినాదంతో మాల మహానాడు నేతలు కరపత్రం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు, మాజీ ఎంపిటిసి రాములు, బాల చెన్నయ్య, గోరేటి కృపానందం, జంగిలి ప్రసాద్, గోరేటి సంజీవ, ఆలూరు ప్రవీణ్, జంగిలి ఆనందు, జంగిలి శ్రీనివాస్, జంగిలి రవికుమార్, కలకొండ రాములు, కేసు మాల బాలస్వామి, అల్లాజీ, కేత మల్ల ఆనంద్, గోరేటి రాజు, చలిచీమల చంద్రమౌళి, కంటోన్ పెల్లి వెంకటయ్య, అంజయ్య, సాలయ్య, కూన పాండు తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్ ప్రైవేట్ పాఠశాలల తరపున
# ఈఆర్ టిడిసి ఏర్పాటుపై ప్రతిపాదనలు

**హైదరాబాద్, అక్టోబర్ 20 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలంగాణ రాష్ట్రంలోని 10,500 గుర్తింపు పొందిన బడ్జెట్ ప్రైవేట్ పాఠశాలల తరపున విద్య అందిస్తున్న తెలంగాణ గుర్తింపు పొందిన పాఠశాలల నిర్వహణ సంఘం (టిఆర్ఎస్ఏంఏ) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రభుత్వ సలహాదారు వేము నరేంద్ర రెడ్డి ద్వారా వినతి పత్రాన్ని సమర్పించింది. ఈ పాఠశాలలు సుమారు 35 లక్షల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తుండగా, సుమారు 3 లక్షల మంది ఉపాధ్యాయులు మరియు సిబ్బంది ఈ పాఠశాలల్లో పనిచేస్తున్నారు. ఈ బడ్జెట్ ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వానికి సుమారు 50% విద్యా బడ్జెట్ను ఆదా చేస్తున్నాయని టిఆర్ఎస్ఏంఏ గుర్తుచేసింది. టిఆర్ఎస్ఏంఏ ఈ సందర్భంలో ప్రభుత్వానికి ప్రధానంగా "ఎడ్యుకేషన్ రీసెర్చ్, ట్రైనింగ్ మరియు డెవలప్మెంట్ సెంటర్" (ఈఆర్ టిడిసి) ఏర్పాటుకు ప్రతిపాదనను సమర్పించింది. ఈ కేంద్రం ద్వారా ఉపాధ్యాయులకు మరియు పాఠశాల నాయకులకు నిరంతర ప్రొఫెషనల్ అభివృద్ధి కార్యక్రమాలు, శిక్షణలు, మరియు వర్క్షాప్లు అందించబడతాయి. ఈ కేంద్రం నూతన విద్యా ఆవిష్కరణలు, ధోరణులు, మరియు తాజా అప్డేట్లను నేర్పించడానికి ఉపయోగపడుతుంది. ఈ కేంద్రం కోసం 5 ఎకరాల





భూమి టిఆర్ఎస్ఏంఏ కే కేటాయించాల్సిందిగా ప్రభుత్వం నుద్దేశించి అభ్యర్థించారు. ఇంకా, టిఆర్ఎస్ఏంఏ కి అధికారిక గుర్తింపు ఇవ్వాలని కోరుతూ, ఈ సంఘం తమ అనుభవాలను మరియు నైపుణ్యాలను ఉపయోగించి విద్యా విధాన రూపకల్పనలో మరియు సంస్కరణల్లో సహకారం అందించగలదని వారు వివరించారు.
సమాజ ఆర్థిక పరిస్థితులు మరియు భవిష్యత్ విద్యా అవసరాలను దృష్టిలో ఉంచుకుని టిఆర్ఎస్ఏంఏ తోడ్పాటును అందించగలదని వారు అభ్యర్థించారు. బడ్జెట్ ప్రైవేట్ పాఠశాలలు (బి పి ఎస్), సామాన్య మరియు మధ్యతరగతి కుటుంబాలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన విద్యను అందిస్తోన్నందున, ఈ పాఠశాలలను ఇతర విద్యా సంస్థల నుండి వేరుగా గుర్తించాలని టిఆర్ఎస్ఏంఏ అభ్యర్థించింది. వీటి ద్వారా విద్యార్థులకు సాంకేతిక మరియు నైపుణ్యాభివృద్ధి జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ఏంఏ రాష్ట్ర అధ్యక్షులు సాదుల మధుసూదన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేశ్ రావు, రాష్ట్ర సలహాదారు కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ వినయ్ కుమార్, ఉపాధ్యక్షుడు రాధా కృష్ణ, మరియు ఇతర టిఆర్ఎస్ఏంఏ నాయకులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల క్యాడర్ స్ట్రెంత్
# పెంపుకు కార్యదర్శుల అసోసియేషన్ డిమాండ్

**హైదరాబాద్, అక్టోబర్ 20 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల అసోసియేషన్ పంచాయతీ కార్యదర్శుల క్యాడర్ స్ట్రెంత్ పెంచుతూ, గ్రామ పంచాయతీలను 1, 2, 3, 4 గ్రేడ్లుగా విభజించాలని, ఆపిఎస్ వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ చేసింది. ఖైరతాబాద్‌లోని జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగిన అసోసియేషన్ రాష్ట్ర సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు పి మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన కార్యవర్గం ఈ కీలక తీర్మానాన్ని చేసింది. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నాలుగు సంవత్సరాల సర్వీస్‌ను పరిగణలోకి తీసుకుని, ప్రమోషన్లు ఇవ్వాలని నిర్ణయించింది. కరోనా నియమాల ప్రకారం, ప్రతి గ్రామ పంచాయతీ 1, 2,



3, 4 గ్రేడ్లుగా విభజించి, పంచాయతీ కార్యదర్శుల క్యాడర్ స్ట్రెంత్‌ను నిర్ణయించాలని, ఖాళీలను గుర్తించి వెంటనే ప్రమోషన్లు కల్పించాలని నిర్ణయించింది. ఓపిఎస్ వ్యవస్థను రద్దు చేసి, ప్రస్తుతం పని చేస్తున్న ఓపిఎస్‌లను రెగ్యులర్ చేయాలని, పంచాయతీరాజ్ యాక్ట్ లో కొన్ని సెక్షన్లను సవరణ చేయాలని డిమాండ్ చేసింది. గ్రామ పంచాయతీల ఆర్థిక పరిస్థితులు, ఇబ్బందులపై తీర్మానం చేసి ఉన్నతాధికారులకు సమర్పించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పంచాయతీ సెక్రెటరీల అసోసియేషన్ అధ్యక్షులు పి. మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఇ. శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర మెడికల్ ఇన్వాల్వేషన్ పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు చిలువేరు నగేష్, ఎమ్ ఎస్ ఎస్ వాణి, జె. పండరి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్-2024 టార్చ్ రిలే ప్రారంభం

**హైదరాబాద్, అక్టోబర్ 20(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
క్రీడల పట్ల విద్యార్థులు చదువు తోపాటు శ్రద్ధ పెట్టాలని, క్రీడలతోనే అంతర్జాతీయ గుర్తింపు వస్తుందని స్పోర్ట్స్ మరియు సంక్షేమ శాఖ ఐజి రమేష్ రెడ్డి అన్నారు. క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ కే. శివసేన రెడ్డి మాట్లాడుతూ, ఒలంపిక్ క్రీడా పోటీలలో తెలంగాణ రాష్ట్రం నుండి పథకం తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యతనిస్తుందని అన్నారు. ఈ ర్యాలీ టీ కె అర్ కమాన్ నుండి ఎల్బీనగర్ సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం వరకు కొనసాగింది. రేపు ఉదయం మేడ్చల్ జిల్లాలో టార్చ్ పర్యటించనున్నది. ఈ కార్యక్రమంలో రూరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహారెడ్డి, రోడ్లు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి,



ఇబ్రహీంపట్నం ఆర్డిఓ సాయి బాబా, స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్ చంద్రారెడ్డి, జిల్లా క్రీడల యువజన




సంక్షేమ అధికారి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

